# గ్రామీణ వ్యవసాయ వాతావరణ సేవా పథకము

భారత వాతావరణ సంస్థ
ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం
లాం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్

# వ్యవసాయ వాతావరణ బులెటిన్

**వాతావరణ సూచన : 28-11-2023**

**చిత్తూర్(ఆంధ్రప్రదేశ్) యొక్క వాతావరణ సూచన - జారీ చేయబడింది :2023-11-28 ( తదుపరి 5 రోజులలో 8:30 IST వరకు చెల్లుతుంది)**

| వాతావరణ కారకం | 2023-11-29 | 2023-11-30 | 2023-12-01 | 2023-12-02 | 2023-12-03 |
|---|---|---|---|---|---|
| వర్షపాతం (మి.మీ.) | 5.0 | 10.0 | 7.0 | 5.0 | 2.0 |
| గరిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 30.0 | 30.6 | 30.3 | 29.3 | 28.6 |
| కనిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 21.8 | 22.3 | 21.7 | 21.4 | 21.2 |
| గాలిలో తేమ శాతం-ఉ (%) | 89 | 91 | 90 | 88 | 90 |
| గాలిలో తేమ శాతం-సా (%) | 77 | 80 | 74 | 78 | 82 |
| గాలి వేగం (కి.మీ./గంటకు) | 8 | 8 | 8 | 12 | 14 |
| గాలి దిశ (డిగ్రీ) | 30 | 30 | 30 | 20 | 330 |
| మబ్బు ఆవరణ (ఆక్టా) | 6 | 8 | 7 | 6 | 5 |

## వాతావరణ సూచనలు:

రాగల అయిదు రోజులలో ఆకాశం పాక్షికంగా మేఘావృతమై వుండి తేలికపాటి జల్లులు కురిసే అవకాశం వుంది. గరిష్ఠ ఉష్ణోగ్రత 29-31 డిగ్రీ సెం.గాను కనిష్ఠ ఉష్ణోగ్రత 21-22 డిగ్రీ సెం.గాను నమోదయ్యే అవకాశం ఉన్నది.

## సాధారణ సలహా:

ఖరీఫ్ పంటల కోత చేపట్టిన రైతులు గింజలలో తేమ శాతం తగినంతగా వుండి శిలీంద్రపు తెగుళ్లు ఆశించకుండా బాగా ఆరబెట్టి పాలిథిన్ గోతాలలో నిల్వ చేసుకోవాలి.

## ఎస్.ఎం.ఎస్. సలహా:

ప్రస్తుతం వరిలో ఆకుముడుత ఆశించకుండా కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 2 గ్రా. (లేదా) అసిఫేట్ 1.5 మి.లీ./ లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి.

## పంట ప్రత్యేక సలహా:

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వేరుశనగ | • ప్రస్తుతం వేరుశనగ విత్తుకొనే రైతులు ధరణి, నారాయణి, కె-6, కె-7, కె-8, కదిరి అమరావతి, భీమ, TCGS-1157, TCGS-1694 (విశిష్ఠ) వంటి రకాలను ఎన్నుకొని ఇమిడాక్లోప్రిడ్ 600 ఎఫ్.ఎస్. 2 మీ.లీ. + 4 మీ.లీ. నీరు కిలో విత్తనానికి చొ.న. విత్తనశుద్ధి చేసి ఆ తరువాత టేబుకోనజోల్ 1 గ్రా. కిలో విత్తనానికి చొ.న. కలిపి ఎకరానికి 60-70 కిలోల విత్తనం చొ.న వాడి, చ. మీ. కు 44 మొక్కలు ఉండేలా చూడాలి. |
| వరి | • ప్రస్తుతం జిల్లాలో నారుమడులు పోసుకుంటున్న రైతులు స్వల్పకాలిక రకాలైన ఎన్.ఎల్.ఆర్-34449, ఎమ్.టి.యు-1010 వంటి రకాలను ఎన్నుకొని ఎకరాకు 25-30 కేజీల |

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| | విత్తనం చొప్పున విత్తనశుద్ధి చేసి విత్తుకోవాలి. |
| కంది | • ప్రస్తుతం కందిలో కాయ తొలుచు పురుగు ఆశించే అవకాశం వుంది. నివారణగా క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ./లీ. (లేదా) క్వినాల్ ఫాస్ 2.0 మి.లీ./లీ. (లేదా) అసిఫేట్ 1.5 గ్రా. లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి. |

## ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా:

| ఉద్యానవన విభాగం | ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా |
|---|---|
| టమోటా | • టమోట పంటలో ఆకు మాడు తెగులు ఆశించి నష్ట పరిచే అవకాశం వుంది. నివారణకు ప్రోపికనజోల్ 1 మి.లీ. (లేక) క్లోరోథలోనిల్ 2 గ్రా. /లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి. |
| వంకాయలు | • వంగ, బెండ వంటి కూరగాయ పంటలలో కాయ తొలుచు పురుగు ఆశించి నష్ట పరిచే అవకాశం వుంది. నివారణకు క్లోరిపైరిఫాస్ 2 మి.లీ./లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి. |